# ఎదురు తిరిగిన గాలి

రచన:
శ్రీ కూతురు రాంరెడ్డి

ఐదేళ్ళుగా ధనరాజు, చౌదరయ్యల మధ్య రాజుకున్న అగ్గి చల్లారిపోయింది. ధనరాజు అబ్బాయి, చౌదరయ్య కూతురూ హైదరాబాదులో చదువుకుంటూ ప్రేమించుకొని పెళ్ళి చేసుకున్నందువల్ల, వాళ్ళూ వాళ్లూ వియ్యంకులై పోయారు, వియ్యంకులై పోవడంవల్ల వాళ్లలో చల్లారిన అగ్గిబూడిదనుకూడా గాలికి వదిలేశారు.

ఊరంతా సంతోషించింది. మీరూ మీరూ వియ్యంకులై కక్షలూ-కావేశాలు మట్టిపెట్టుకున్న మీవల్ల మాజీవితాలు బాగుపడతాయంది. ఇకముందుకూడా ఇరువురిమధ్య వైరముండకూడదని ఊరంతా పోలేరమ్మకు మొక్కుకుంది.

కాని వారిద్దరి కుడిభుజాలైన అప్పలస్వామి, ఏడుకొండలు మొహాలు పేలిపోయాయి. కత్తివాటేసినా నెత్తురు చుక్కలేకుండా ఐపోయాయి. ఊరంతా సంతోషిస్తుంటే వారు ఏడుస్తున్నారు. ఇక వాళ్ళ బ్రతుకులు దుర్భరమై పోయాయని నెత్తిన గుడ్డ లేసుకున్నారు. ఏం చేయాలో తోచక ఒకరోజు పోలేరమ్మ గుడిముందు చెట్టుక్రింద ఇరువురూ సమావేశమయ్యారు.

'ఏడుకొండలూ, ఇన్నాళ్లూ వాళ్ల ఉప్పుతిని ఎ చీకూ చింతా లేకుండా బ్రతికాం. ఇప్పుడు వాళ్ళిద్దరూ ఏకమై మనల్ని తన్నేసి - వారి చాయల్లోకికూడా రానివ్వడం లేదు. ఇక మనకు దారేది?' అన్నాడు అప్పలస్వామి.

'నేనూ అదే ఆలోచిస్తున్నాను. ఇన్నాళ్ళూ వాళ్ల బలం చూసుకొని, వాళ్ళచాయల్లో మకుటంలేని మహారాజుల్లా వెలిగిపోయాం. వాళ్ళు ఏకమయ్యాక, ఉప్పుకూడా మనకు పుట్టడంలేదు, ఈ వూళ్లో కుర్రాళ్ళుసైతం దగ్గరికి రానివ్వడంలేదు. ఇక మనం ఈ ఊళ్ళో ఉండేకంటే ఏపట్నమో వెళ్ళి కూలి చేసుకోవడం నయం' అన్నాడు ఏడుకొండలు.

'అలా నిరుత్సాహపడకు కొండలూ. మనం మూతిమీద మీసమున్న మగాళ్ళం. కార్యరంగంలోకిదూకితే సాధించక పోము.'

'అయితే ఏం చేద్దామంటావ్.'

'వచ్చింది....'

'ఏమిటది?'

'ఒక బ్రహ్మాండమైన ఆలోచన.'

'ఏమిటి?'

'చెబుతాను,'

'త్వరగా చెప్పవయ్యా.'

'వాళ్ళిద్దరిలో తిరిగి వైరం కలిగించాలి. చల్లారిన అగ్గి తిరిగి రాజుకోవాలి. ...అంతే కదూ?' అన్నాడు అప్పలస్వామి కళ్ళింతచేసి.

'అవును, అదే మనక్కావాలి. అప్పుడే మన బ్రతుకులకు విలువేర్పడుతుంది' అన్నాడు ఏడుకొండలు,

'ఈరాత్రే నువ్వెళ్ళి ధనరాజు పంటకాలువ తెగ్గొట్టి చౌదరయ్య పొలంలోకి కట్టేయ్. నేవెళ్ళి చౌదరయ్య పొలం కొంతకోసి ధనరాజు పొలంలో పెట్టేస్తా. ఎలా ఉంది ఆలోచన?' అంటూ లంకచుట్ట పెలిగించుకున్నాడు అప్పలస్వామి.

'బ్రహ్మాండంగా ఉంది. కానీ....

'కానీలేదు, గీనీలేదు. పద, ఎవరైనా చూస్తారు' అంటూ ఏడుకొండలు వెన్ను తట్టాడు అప్పలస్వామి.

* * *

వసారాలో వాలుకుర్చీలో కూర్చొని, చార్మినార్ సిగరెట్టు నోట్లో పెట్టుకొని, అగ్గిపుల్ల వెలిగించి - గేటుదాటి పిల్లిలా వస్తున్న అప్పలస్వామిని గ్రహించి, సిగరెట్టు అంటించుకొని వెలుగుతున్న అగ్గిపుల్లను 'ఉఫ్' మని ఆర్పి దూరంగా విసిరాడు ధనరాజు.

అప్పలస్వామివచ్చి అతనిముందు అతి వినయంగా మెలికలు తిరిగిపోతూ నుంచున్నాడు.

ధనరాజు రెండు దమ్ములాగి సిగరెట్టు పొగలోకిచూస్తూ, 'ఏం అప్పలస్వామీ చాన్నాళ్ళకు కన్పించావ్?' అన్నాడు.

'అబ్బే, ఏం లేదండీ....మిమ్మల్నొక్కసారి చూసిపోదామని ...చూసిపోదామని' గొణిగాడు.

'చూశావుగా, ఇక వెళ్ళు....'

'అమ్మమ్మమ్మ: అంతమాటంటే చచ్చిపోతాను, ఇన్నాళ్ళూ మీ కాళ్ళక్రింద చెప్పులాగా బ్రతికినాను. మిమ్మల్ని రోజుకొక్కసారైనా చూడకుంటే నేను బ్రతకలేనండి' అంటూ అప్పలస్వామి ధనరాజు కాళ్ళదగ్గరకు చేరాడు.

ధనరాజు ఒకసారి సిగరెట్టు దమ్ము లాగి, 'నాకూ అలాగే అనిపిస్తుందయ్యా! ఎప్పుడూ నా వెన్నంటి తిరుగుతూ- నా బాగోగులు చూసుకున్నే నిన్ను వదులుకోవడం నా కుడి భుజాన్ని పోగొట్టుకున్నట్లనిపిస్తుంది. ఏంచేస్తాం. నీతో అవసరం తీరిపోయింది' అన్నాడు.

'నాతో మీకు అవసరం ఉన్నా, లేకపోయినా, మీ పాలేరుగానన్నా నన్ను దగ్గరికి తీయండి. మీ యింటిముందు కుక్కలా పడుంటాను' అంటూ ధనరాజు కాళ్లు పట్టుకొని అతని ఆజ్ఞకోసం అతని కళ్ళల్లోకి చూడసాగాడు అప్పలస్వామి.

'సరే, చూద్దాంలే '

'ఆమాటంటే చచ్చిపోతాను. పిల్లా పాపా కలిగినోణ్ణి' అంటూ అతనికాళ్ళు గట్టిగా పట్టుకున్నాడు అప్పలస్వామి,

'సరే లేవయ్యా! నువ్వింతగా అడుగుతుంటే కాదంటానా.'

సంతోషంగా గుండెనిండా ఊపిరి పీల్చుతున్నాడు, అప్పలస్వామి.

'ఊఁ! ఇంతకీ ఊరంతా ఏమంటుంది?' అంటూ ప్రశ్నించాడు ధనరాజు.

'ఊరుకేంటండీ. మీరూ చౌదరయ్యగారూ వియ్యంకుళ్లై, మీరూ మీరూ కలిసిపోయాక రోజూ పండగా చేసుకుంటు న్నట్టుంది.'

తృప్తిగా చిరునవ్వు విడిచాడు ధనరాజు.

'అన్నట్టు, అయ్యా! నిన్నసాయంత్రం బుద్ధిపుట్టి మీ పొలంకేసి వెళ్ళాను. అక్కడ చౌదరిగారు నుంచొని వాళ్ళ పాలేరుతో మీ నీరంతా వాళ్ళపొలాలికి తిరక్కట్టించుకున్నా రండీ! మళ్ళీ ఇవేమిటండీ వైరానికి నాంది పలుకుతున్నా డు....' అంటూ విషప్రయోగం చేశాడు అప్పలస్వామి.

ధనరాజు ఆమాటలకు ఉద్రిక్తుడై సిగరెట్టును నేలకేసి కొట్టి, కాలితో కసిగా నలిపి—'ఏఁవిటీ! చౌధరయ్య నా పొలంనీరు తనపొలంలోకి తిరక్కట్టించుకున్నాడా? చూస్తా ను, వాడిఅంతు చూస్తాను.' అంటూ, కుర్చీలోంచిలేచి— 'అప్పలస్వామీ' అంటూ కేకేశాడు. అప్పలస్వామి ఎంతో దూరంలో లేన్నట్లు.

'అయ్యా!' అంటూ చేతులు జోడించి నిలుచున్నాడు అప్పలస్వామి.

'మన పార్టీనంతా సిద్ధం చెయ్. వాడి అమిరితీర్చందే నాకీ రాత్రి నిద్రపట్టదు' ఆవేశంతో ఊగిపోయారు ధనరాజు.

'అయ్యా! మీరట్టే తొందర '

'నువ్వు నాకింకేం చెప్పక్కర్లేదు వెళ్ళు .. వెళ్లి మన పార్టీని సిద్ధంచెయ్. ఇవాళ చావిడికాడ తలకాయలు ఎగ రాలి. నెత్తుర్లు పారాలి.'


'చిత్తం!' అంటూ ఒళ్ళు తెలియని ఆనందంతో బయ టికి పరుగెత్తాడు అప్పలస్వామి.

* * *

'ఏడుకొండలూ! నువ్వు చెబుతున్నది నిజమేనా? ధన రాజ్ నా పంటచేళ్ళకు కోతకొంచి, తన పొలంలో పెట్టిం చాడా! వాడికే పోయేకాలమొచ్చింది....?' చౌదరయ్య, కోపంగా అరిచాడు.

'అదే నాకూ అర్థమై చావడం లేదండీ!' అవ్వ, అవ్వ, మీరిద్దరూ కలిసిపోయారని ఊరంతా సంబరపడుతుంటే మళ్ళీ ఇదేమిటండీ అతని నైజం అగ్గి రాచేసినట్టు, ఏమైనా

ఫోన్ నెం.: 21286



Saradha
KNITTING MILLS
TIRUPUR-638

బపితావారి ...
ప్రత్యేక తయారింపులు

• సీఫోర్, • చూస్త్రీ,
• రావ్ టూ, • సెలెక్ట్ ఒన్
• దట్ సెలెక్షన్.

ఇవే మా ప్రత్యేక తయారింపులైన
జెట్టీలు - బనియన్లు.

తయారించువారు :
Phone : 22909
BAPITHA KNITTERS
Lakshmi Nagar, Tirupur - 638 602.

శాంతంగా మీరూ మీరూ పరిశీలించుకోవాలిగానీ, తగవుల్లోకి దిగడం భావ్యంకాదు' సెగపెట్టి నీళ్లు చిలకరిస్తున్నాడు ఏడుకొండలు.

'హుఁ....పరిష్కారం....కావాలనే చిచ్చుపెట్టిన అతనితో శాంతంగా పరిష్కారం ఎలా కుదురుతుంది, ఏడుకొండలూ!'

'ఏమైనా మీరు తగవుల్లోకి దిగడం మంచిది కాదు.'

'తోక ముడుచుకొని కూర్చోమ్మంటావా?'

'అబ్బె, అది కాదండీ!'

'మరి ...?'

'మీరొక్కసారి ధనరాజ్‌గారి దగ్గరికెళ్లి ....'

అతనిమాటల్ని మధ్యలోనే త్రుంచేశాడు చౌదరయ్య. ఏడుకొండలు కిక్కురుమనకుండా నోరు మూసుకున్నాడు.

'నేను వాడిదగ్గిరికి వెళ్ళడం కల్లో జరగదు. వాడికే రోషం ఉందనుకుంటే నాకు అంతకంటే రెండంతలుంది. వాడు పులైతే నేను సింహాన్ని.' అంటూ ఆవేశంతో చాతీనంతా ఉబ్బిస్తూ—

'ఏడుకొండలూ....' అన్నాడు.

'అయ్యా!'

'మన పార్టీవాళ్ళందర్నీ ఇక్కడికి తీసుకురా. ఆతర్వాత జరగాల్సింది.... నేను చెబుతా.... ఆవేశం వచ్చాక-కలతలు మొలకెత్తాక, వియ్యంకుడూ లేదు, సయ్యంకుడూ లేదు .... ఆరోజే ప్రెసిడెంటు గిరికి పోటీ చేసినప్పుడే బుర్ర విరగొట్టాల్సింది. క్షణంలో తప్పిపోయింది. వరే ఈరోజే చూస్తాను. చావడికాడ వాడి శవమైనా యెగరాలి.... లేదా నాదైనా యెగరాలి వెళ్ళవయ్యా ఏడుకొండలూ. ఇంకా చూస్తావెందుకు' అంటూ ఏడుకొండలు వీపుపై ఒకటి చరిచాడు చౌదరయ్య.

ఆదెబ్బ గట్టిగా వద్దా—సంతోషంతో విండిపోయిన అతడు ఏం చెప్పలేకుండా అక్కడినుండి కదిలాడు ఏడుకొండలు.

* * *

చావడికి కొంతదూరంలో ఇరువైపులా రెండుపార్టీలు నిలబడ్డాయి. జనం అందరిచేతులో కర్రలున్నాయి.

అంతా కోలాహలం.

రెండుపార్టీలు మెల్లగా ముందుకు అడుగేశాయి. ఆ పార్టీ జనంముందు—ఒకవైపు ధనరాజ్. మరొకవైపు చౌదరయ్య. వాళ్ళ చేతుల్లోనూ కర్రలున్నాయి.

ఇరువురి గుండెలూ ఎగరివడుతున్నాయి.

అప్పటివరకూ వారిరువురి ప్రక్కనున్న అప్పలస్వామీ, ఏడుకొండలూ—పార్టీ పార్టీ చెరువైనాకొద్దీ వెనక్కిపోతున్నారు.

ఇరుపార్టీలలో కల్లోలం అధికంగా చెలరేగింది. ఊళ్లోని ముసలి ముతకవాళ్ళు, మరియు ఆడజనం ఎన్ని శవాలు ఎగిరిపడతాయో - చావిడి ఎంతటి నెత్తుటి మయమవుతుందోనని గుండెలు బాదుకుంటున్నారు. పిల్లా పాపా రోధిస్తున్నారు. పార్టీల్లో ఉన్న భర్తలకోసం భార్యలు భోరుమని ఏడుస్తున్నారు.

పెగలైరగులుతున్న రెండుపార్టీలు దగ్గరవుతున్నాయి. మరీ దగ్గరవుతున్నాయి. ఒకటే గోల, ఆవేశంగా అరుపులు....తిట్లు....ఉద్రిక్తత....కర్రలన్నీ మెల్లగా పైకి లేస్తున్నాయి.

పార్టీలు పూర్తిగా దగ్గరికయ్యాయి.

కలసిపోయాయి.

ధనరాజ్, చౌదరయ్య ముందు నిలిచాడు.

వారిరువురు ఒకరిమొహం ఒకరు చూసుకున్నారు.

చిరునవ్వు నవ్వుకున్నారు.

కళ్ళు మీటుకున్నారు.

చేతుల్లోని కర్రను క్రిందపడేసి పెద్దగానవ్వి చేయీ చేయీ కలుపుకున్నారు.

ప్రక్కకు తప్పుకున్నారు.

తప్పుకొని—

'చూస్తారేమిట్రా పైనం. చితకతన్నండి పెదవల్ని.' అంటూ ధనరాజు పార్టీజనాన్ని అప్పలస్వామి మీదికి— చౌదరయ్యపార్టీజనాన్ని ఏడుకొండలమీదికి ఉసిగొలిపారు.

ఆ పరిణామానికి ఊరంతా ముక్కున వేలేసుకుంది.